సంపుటి :02 సంచిక :289 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

సోమవారం 26, జనవరి 2026

## ఫోన్ ట్యాపింగ్‌లో జైలు శిక్ష తప్పదు

- మంత్రి పొంగులేటి నిప్పులు
- వర్ధన్నపేటలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

05



## ఎల్లుండి నుంచే వనదేవతల కొలువు

- కన్నెపల్లి నుంచి సారలమ్మ రాకతో మహాజాతర షురూ
- రెండోరోజు చిలకలగుట్ట నుంచి గద్దెపైకి సారక్క కుంకుమభరిణ
- మూడోరోజు భక్తుల మొక్కులు
- చివరి రోజు గిరి దేవతల వన ప్రవేశంతో జాతర పరిసమాప్తి

02

మేడారం మహాజాతర ప్రారంభానికి మరో ఒకరోజు మాత్రమే సమయం ఉండగా వీఐపీ, వీవీఐపీ పాస్‌లు విడుదల కావటం ఇపుడిపుడే మొదలైంది. అయితే పాస్‌ల కోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కొద్ది రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నితానై మేడారం జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆమె పనుల్లో ఆమె బిజీగా ఉండగా జాతరలో అధికార పార్టీకి చెందిన ఓ నేత `షాడో మంత్రిగా చలామణి అవుతున్నాడు. ప్రొటోకాల్, వీవీఐపీ దర్శనాల విషయంలో చక్రం తిప్పుతున్నాడు. అతడు సిఫార్సు చేసిన మనుషులకు గంటల్లో అమ్మవార్ల దర్శనం ఇట్టే అయిపోతుంది. అతడు కనుసైగ చేస్తేచాలు యంత్రాంగం అలెర్ట్ అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని, షాడో పెత్తనం తప్పించాలని, తక్షణం పాస్‌లను అందజేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతున్నది.

- అక్షరదర్బార్, హనుమకొండ

# పాసుల గోల

మేడారంలో 'షాడో' పెత్తనం

02

- 28న మహాజాతర ప్రారంభం
- ఇప్పటివరకు అందని వీఐపీ, వీవీఐపీ పాస్‌లు
- పాస్‌ల కోసం వేలాది మంది ఎదురుచూపులు
- మంత్రి అనుచరుడి కటాక్షం ఉంటే అమ్మవార్ల దర్శనభాగ్యం
- షాడో ఏది చెప్తే అదే శిలాశాసనం
- ఆయన చెప్పిన వారికి రాచ మర్యాదలతో దర్శనం






- ఉలిక్కిపడిన దండకారణ్యం
- మావోయిస్టుల దొంగదెబ్బ..
- పేలిన మందుపాతరలు
- 11 మంది జవాన్లకు గాయాలు
- క్షతగాత్రుల్లో 10 మంది డీఆర్జీ సిబ్బంది, ఒక కోబ్రా జవాన్

# కర్రెగుట్టల్లో పేలుళ్లు

05

## మువ్వన్నెల రెపరెపలు..

- హనుమకొండలో ఘనంగా గణతంత్ర వేడుకలు
- పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ

02





## భూపాలపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

- ఎమ్మెల్యే గండ్రతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం

అక్షర దర్బార్, భూపాలపల్లి: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పాసుల గోల

- 28న సమ్మక్క సారలమ్మ మహాజాతర ప్రారంభం
- ఇప్పుడిప్పుడే మొదలైన వీఐపీ, వీవీఐపీ పాస్‌ల జారీ
- పాస్‌ల కోసం వేలాది మంది ఎదురుచూపులు
- మేడారంలో 'షాడో' పెత్తనం
- మంత్రి అనుచరుడి కటాక్షం ఉంటే అమ్మవార్ల దర్శనభాగ్యం
- షాడో ఏది చెప్తే అదే శిలాశాసనం
- ఆయన చెప్పిన వారికి రాచ మర్యాదలతో దర్శనం

అక్షరదర్బార్, హనుమకొండ : మేడారం మహాజాతర ఈనెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరగనుంది. అయితే.. ఇప్పటికే ముందస్తు దర్శనం చేసుకునే వారు లక్షలాదిగా తరలివస్తున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క అన్ని తానై వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరకు వారం రోజుల ముందే వీఐపీ, వీవీఐపీ పాస్‌లు జారీ అవుతాయి. కానీ... ఈసారి జాతరకు ఇప్పుడిప్పుడే ఆ పాస్‌లు జారీ అవుతున్నాయి. జాతర ఎల్లుండి ప్రారంభం కావాల్సి ఉండగా, పాస్‌లు జారీ ఇప్పుడిప్పుడే మొదలుకావటం విమర్శలకు దారి తీస్తున్నది. గతంలో జాతర ప్రారంభం కావడానికి మూడు నాలుగు రోజుల ముందే వీఐపీ, వీవీఐపీ, వెహికల్ పాసులు జారీ అయ్యేవి. దీంతో ఈసారి ప్రభుత్వ ఉన్నతాధికార ులు, ప్రజాప్రతినిధులు ఎవరికి వారు ఎప్పుడు చేతిలో పడతాయా అని వాటి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

## - పెత్తనం ఇలా..

మంత్రి సీతక్క తన పనుల్లో తాను బిజీ బిజీగా ఉంటుండగా, ఆమె అనుచరుడొకరు షాడో మంత్రిగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విమర్శల సారాంశం ఇదీ.. ములుగు జిల్లాలో అధికార పార్టీ అగ్రనేత అయిన ఆ నేత మహాజాతరలో చక్రం తిప్పుతున్నాడు. మేడారం జాతరలో ప్రొటోకాల్, వీవీఐపీల దర్శనాలు మొత్తం ఇతని కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. మేడారం విధుల్లో ఉన్న పోలీస్ యంత్రాంగం, అధికార యంత్రాంగం మొత్తం.. అతను కి.. అంటే..కి, కా.. అంటే కా.. అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. సదరు షాడో చెప్పిన వారికి దగ్గరుండి వన దేవతల దర్శనం చేయిస్తున్నారు. అతడు ఒక్కమాట యంత్రాంగానికి చెప్తే చాలు.. ఇక మేడారం చేరుకున్న వారికి రాచబాటే అవుతున్నది. అతడి సిఫార్సు ఇస్తే వాహనం సరాసరి వనదేవతల గద్దెల సమీపం వరకు వాహనం వెళ్తున్నది. ప్రోటోకాల్ అధికారులు, పోలీసులు దగ్గరుండి వారికి అమ్మవార్ల దర్శనం చేయిస్తారు.

## - పాస్ లు లేక ఇబ్బందులు

సాధారణంగా వీఐపీ, వీవీఐపీ పాస్‌లు తీసుకునే వారిలో ఎక్కువ మంది తమ ఇంట్లోని సీనియర్ సిటిజన్స్, అనారోగ్యంతో బాధపడేవారి కోసం ఉంటారు. క్యూలైన్లలో నించొని అమ్మవార్ల దర్శనం చేసుకోలేని వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటారు. ఒకవేళ పాస్‌లు లేకపోయినా, ఎక్కువ ధర చెల్లించి, టిక్కెట్లు తీసుకుని దర్శనం చేసుకుందామా.. అంటే మేడారంలో ఆ సౌకర్యం కూడా లేదు. ఎంతటి వారైనా గంటల కొద్దీ క్యూలైన్లో నించోవాల్సిందే. చచ్చిచెడి అమ్మవార్ల దర్శనం చేసుకోవాల్సిందే. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా స్పందించి తక్షణం వీఐపీ, వీవీఐపీ పాస్‌లు విడుదల చేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతున్నది.

## - పాసులను ఫలారంలా పంచి పెట్టలేం: మంత్రి సీతక్క

మీడియా ప్రతినిధులు మేడారం జాతర పాస్‌లపై మంత్రి సీతక్కను ప్రశ్నించగా, ఆమె పెడసరంగా సమాధానమివ్వడం విమర్శలకు దారి తీసింది. పాస్‌లను ఫలాహారంలో పంచిపెట్టలేమని, తమకు లక్షల పాసులను ముద్రించే ఆలోచన లేదని కట్టె విరిచినట్లు వ్యాఖ్యానించారు. తాము పరిమిత సంఖ్యలో పాస్‌లు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తులకు వీవీఐపీల తాకిడి ఉండొద్దనే కారణంతోనే పాస్‌లు పరిమిత సంఖ్యలో ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు సరే... మరి ఆ పాస్‌లు ఎప్పుడు అందుతాయనే అంశంపై మాత్రం, మంత్రి స్పష్టత ఇవ్వలేదు. పైగా పాస్‌లు జారీ చేయకుండానే, తిరిగి వీఐపీ, వీఐపీలు క్రమశిక్షణ, సంయమనంతో ఉండాలని మంత్రి సలహా ఇవ్వడం కొసమెరుపు.



# ఎల్లుండి నుంచే వనదేవతల కొలువు

- కన్నెపల్లి నుంచి సారలమ్మ రాకతో మహాజాతర షురూ
- రెండోరోజు చిలకలగుట్ట నుంచి గద్దెపైకి సారక్క కుంకుమభరిణ
- మూడోరోజు భక్తుల మొక్కులు
- చివరి రోజు గిరి దేవతల వన ప్రవేశంతో జాతర పరిసమాప్తి

అక్షరదర్బార్, మేడారం : ములుగు జిల్లాలోని మేడారంలో బుధవారం నుంచి మహాజాతర ప్రారంభం కానున్నది. నాలుగు రోజుల పాటు జాతర ప్రతిష్ఠాత్మకంగా జరుగనుంది. కోట్లాది భక్తులు వన దేవతలను దర్శించుకోనున్నారు. మొదటి రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును, కొండాయి నుంచి గోవిందరాజును మేడారంలోని గద్దెలపైకి ప్రతిష్ఠిస్తారు. జాతరలో అత్యంత కీలకమైన రెండవ రోజు (జనవరి 29), చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి కుంకుమ భరిణె రూపంలో గద్దెపైకి చేరుకుంటుంది. ఈ సమయంలో గిరిజన పూజారుల పూనకాలు, పోలీసుల గాలిలోకి కాల్పుల మధ్య తల్లికి భక్తులు నీరాజనాలు పలుకుతారు. మూడవ రోజు (జనవరి 30) భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) దేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన జనవరి 31న దేవతల వనప్రవేశంతో ఈ మహాజాతర ముగుస్తుంది. జాతర సజావుగా సాగడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల కోసం నీటి నిల్వను ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుద్ధ్యం మరియు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండేళ్లకోసారి మాత్రమే అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారనే నమ్మకంతో గిరిజన పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వేడుకను నిర్వహిస్తారు. ఇప్పటికే మండమెలిగే పండుగ ముగియడంతో మేడారం అడవి ప్రాంతం కోట్లాది మంది భక్తుల రాకతో జనసముద్రాన్ని తలపిస్తోంది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్



అక్షరదర్బార్, హనుమకొండ: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలో సోమవారం ఘనంగా జరిగాయి. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమర యోధులను పూలమాలలు, శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డీఆర్డీఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత తిలకించారు. ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువుల సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## - జిల్లా కలెక్టరేట్ లో..

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవీ గణేష్, జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో పొంగులేటి పర్యటన

అక్షరదర్బార్, భూపాలపల్లి:రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ సంకీర్త్ తో పాటు అధికారులు, ప్రజాప్రతినిదులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# మహాశివరాత్రికి ఘన ఏర్పాట్లు

## శ్రీకుంకుమేశ్వర స్వామి ఆలయంలో 50 ఏళ్ల తర్వాత మహా రథోత్సవం

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవ స్థానంలో ఫిబ్రవరి ఆదివారం నాడు అత్యంత ప్రతిష్టాత్మకంగా మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్ణయించారు. సుమారు 50 సంవత్సరాల తర్వాత మహా రథోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా గౌరవ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రాంగణంలో మహాశివ రాత్రి మహోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పరకాల ఆర్డీఓ నారాయణ, తహసిల్దార్ విజయ లక్ష్మి , పరకాల సిఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ కోమళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, డా. సరోజన సత్యనారాయణ, కందుకూరి శ్రీధర్, తోట రవి, నవీన్, సావులా రామ్, సంధ్య సత్యనారాయణ, ధర్మకర్తలు, వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ ఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం ప్రారంభం

అక్షర దర్బార్ శాయంపేట :  శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంను సర్పంచ్ ఎడ్ల స్వరూప సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు రోజు వారి కూలీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్ రావు, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ అశోక్ కు ఉత్తమ సేవా అవార్డు

అక్షర దర్బార్ శాయంపేట : మానవత్వాన్ని చాటుతున్న సామాజిక సేవకుడు అమ్మ అశోక్ కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా  ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఆకలితో ఉన్న అభాగ్యులకు ఒక్క పూట అన్నం పెడితే కలిగే తృప్తి కోటి రూపాయలు ఇచ్చినా దొరకదని నమ్ముతారు. ఆయన అనాథలకు తానొక కొడుకుగా మారి ఆకలి కేకల మధ్య అలమటించే వారికి ఆపన్నహస్తం అందిస్తున్నారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ అవార్డు అందించి సత్కరించింది.





ప్రశంసాపత్రం అందుకుంటున్న మున్సిపల్ ఉద్యోగి రవి



ప్రశంసాపత్రం అందుకుంటున్న నడికూడ తహసీల్దార్ రాణి

# టీపీఓ సుష్మకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

## నడికూడ తహసీల్దార్ రాణి, ఏవో పోరిక జై సింగ్

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీకి చెందిన టిపిఓ కడారి సుష్మ, మున్సిపాలిటీ ఉద్యోగి రవికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం జరిగింది. అదేవిధంగా నడికూడ మండల వ్యవసాయ అధికారి



ప్రశంసాపత్రం అందుకుంటున్న పరకాల టీపీఓ కె.సుష్మ

పోరిక జై సింగ్ , నడికూడ తహసిల్దార్ రాణి, పరకాల ప్రభుత్వ హస్పటల్ రేడియో గ్రాఫర్ రాసమల కృష్ణ  అందుకున్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంఏఓ పోరిక జై సింగ్



ప్రశంసాపత్రం అందుకుంటున్న రేడియో గ్రాఫర్ కృష్ణ



# మొట్లపల్లిలో ఘనంగా 'గణతంత్ర' వేడుకలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గతంలో ఎన్నడు లేని విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలో గంగిరెద్దుల విన్యాసాలు ఆహుతులను ఆకర్షించాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్సీసీ విద్యార్థులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో ప్రశంస పత్రం పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యలో ప్రథమ స్థానం లభించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లింగాల కుమారస్వామి కార్యదర్శి సుజాత ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యంరెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సరూప వార్డు మెంబర్లు శ్రీనివాస్ డ్యాగా రమేష్. అనూష. రవీందర్ . గురువయ్య. గ్రామ పెద్దలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి  పాల్గొన్నారు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అక్షర దర్బార్, భూపాలపల్లి : మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రేగొండ మండల కేంద్రానికి చెందిన కురాకుల వెంకటేష్ కు రూ.1,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను కోరారు

# అవినీతి ఆర్ఐపై విచారణ షురూ..

## - అక్షర దర్బార్ ఎఫెక్ట్

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: "అవినీతి ఆర్ఐ ఆగడాలు" అంటూ అక్షర దర్బార్ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీఓ) స్పందించినట్లు తెలిసింది. సంబంధిత శాఖ అధికారులతో అతనిపై విచారణ జరిపించి రిపోర్టు పంపాలని ఆదేశించినట్లు సమాచారం. శనివారం అక్షర దర్బార్ దినపత్రికలో ప్రచురించిన. "ఆర్ఐ ఆగడాలు" వార్త భూపాలపల్లి జిల్లాలో కలకలం రేపింది ఇంటిలిజెన్స్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు ఈ వార్తపై పలువురి ని ఆరాతీసి నిజానిజాలను పరిశీలించారు. మండలంలోని ప్రజలు అక్షర దర్బార్ వార్తా విలేకరి కి ఫోన్ల ద్వారా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు ఆర్ఐ అవినీతిపై అక్షర సమరం సాగించాలని మనోధైర్యాన్ని కలిగించారు ఆర్ఐ ఆగడాలకు వెన్నుదన్నుగా ఉండే కొంతమందికి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి "ఇసుక మాఫియా" ఒక్కసారిగా ఉలిక్కి పడింది అవినీతి ఆర్ ఐ ని రక్షించేందుకు. శతదా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే కంచే చేనుమే సిందన్న




చందంగా.. ఇతని అవినీతిలో భాగస్వామ్యం ఉన్న అధికారితో విచారణ జరిపించడం గమనహర్వం.



వెంకటాపూర్ : జెం డా ఆవిష్కరించిన సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ స్వామి



భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్



వెంకటాపురం : శ్రీ విశ్వ జ్యోతి స్కూల్లో త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు


అక్షర దర్బార్ Voice of the people

# మువ్వన్నెల రెపరెపలు

- జెండావిష్కరణ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- జాతీయ నాయకుల వేషధారణలో అలరించిన విద్యార్థులు

అక్షర దర్బార్, నెట్ వర్క్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర వాయువులు అందించడానికి ఎందరో త్యాగధనులు తమ విలువైన ప్రాణాలను ఫణంగా పెట్టారన్నారు. త్యాగఫలమే నేటి స్వతంత్ర భారతదేశమన్నారు.



ములుగు : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



నర్సంపేట : బాలాజీ స్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి



నర్సంపేట : ఆదర్శవాణి స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



నర్సంపేట : గీతాంజలి స్కూల్లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపల్ రాజేష్




నర్సంపేట : బిట్స్ స్కూల్ లో మాట్లాడుతున్న రాజేంద్ర ప్రసాద్



భూపాలపల్లి క్రైమ్: భూపాలపల్లి జిల్లా కోర్టులో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు



భూపాలపల్లి : జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ సంకీర్త్



వెంకటాపూర్ : గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు



ములుగు : జెండా ఆవిష్కరించిన ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్



మరిపెడ : జెండా వందనం చేస్తున్న సర్పంచ్ తేజావత్ నాగ నాయక్



పరకాల: శారదా విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మొగుళ్లపల్లి : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై బోరగాల అశోక్



వెంకటాపూర్ : వేదవ్యాస ఉన్నత పాఠశాలలో..

# ఫోన్ ట్యాపింగ్ లో జైలు శిక్ష తప్పదు

- మంత్రి పొంగులేటి నిప్పులు
- వర్ధన్నపేటలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షరదర్బార్, వర్ధన్నపేట: గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులు నిర్మించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్స్ స్టేడియం, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేస్తున్న సంక్షేమ పనులను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ శ్రేణులు అంబోతుల్లా రోడ్లపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారని పొంగులేటి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన



అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వంటి అక్రమాలకు పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి తగిన శిక్ష పడటం ఖాయమని హెచ్చరించారు. పదేళ్ల కాలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని వారు, నేడు ఇందిరమ్మ ఇళ్లపై మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు.

### - జీపీలుగా తండాలు

స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్‌ను "డ్రామా రావు"గా సంబోధిస్తూ.. ఏసీ గదుల్లో కూర్చుని డ్రామాలు చేయడం కాదు, ధైర్యముంటే ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు. వర్ధన్నపేట అభివృద్ధిపై కొందరు ధృతరాష్ట్రుల్లా మాట్లాడుతున్నారని, గత పాలకులు ఈ నియోజకవర్గంపై సవతి ప్రేమ చూపారని విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని, 11 తండాలను మున్సిపాలిటీ నుంచి విడదీసి గ్రామ పంచాయతీలుగా మారుస్తామని ప్రకటించారు.

### - మంత్రి కృషి వల్లే నిధులు

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు సకాలంలో నిధులు అందుతున్నాయంటే అది మంత్రి పొంగులేటి చొరవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో పేలుళ్లు

- ఉలిక్కిపడిన దండకారణ్యం
- మావోయిస్టుల దొంగదెబ్బ.. పేలిన మందుపాతరలు
- 11 మంది జవాన్లకు గాయాలు
- క్షతగాత్రుల్లో 10 మంది డీఆర్జీ సిబ్బంది, ఒక కోబ్రా జవాన్

అక్షరదర్బార్, వరంగల్ : రిపబ్లిక్ డే వేడుకల వేళ ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి రక్తపాతం సృష్టించేందుకు ప్రయత్నించారు. తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల లక్ష్యంగా మావోయిస్టులు ఐఈడీలు అమర్చారు. సోమవారం వాటిలో కొన్ని పేలి 11 మంది జవాన్లు గాయపడ్డారు. గాయపడిన వారిలో 10 మంది డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది కాగా, ఒకరు కోబ్రా బెటాలియన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ రుద్రేష్ సింగ్‌గా గుర్తించారు. ఆదివారం ఉదయం భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, వరుసగా ఐఈడీలు పేలడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన జవాన్లను వెంటనే ఆర్మీ హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి కళ్లకు తీవ్ర గాయాలవ్వగా, మరికొందరి కాళ్లకు గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న కర్రెగుట్ట ప్రాంతంలో గతేడాది ఏప్రిల్–మే నెలల్లో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించి 31 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టాయి. ఆ సమయంలోనే సుమారు 450కి పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నారు. ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేక, భద్రతా బలగాల పట్టును సడలించేందుకే మావోయిస్టులు ఇలాంటి వ్యూహాత్మక దాడులకు పాల్పడుతున్నారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా బలగాలు హైఅలర్ట్ ప్రకటించాయి. రిపబ్లిక్ డే సందర్భంగా అటవీ ప్రాంతాల్లో మరింత భారీగా కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేశారు. మావోయిస్టుల ఏరివేత చర్యలు నిరంతరం కొనసాగుతాయని, ఇలాంటి పిరికిపంద చర్యలకు భయపడబోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కర్రెగుట్ట సమీపంలోని కొత్త సెక్యూరిటీ క్యాంపుల వద్ద భద్రతను మరింత కఠినతరం చేశారు.

# అన్ని సర్కిళ్లలో డాష్ బోర్డులు

- టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- విద్యుత్ భవన్ వద్ద జాతీయ జెండా ఎగరవేత

అక్షరదర్బార్, హనుమకొండ: వచ్చే గణతంత్ర దినోత్సవం వరకు అన్ని సర్కిల్స్ లో డాష్ బోర్డులు పెట్టబోతున్నామని, 33, 11 కేవీ లైన్లన్నీ జీఐఎస్ మ్యాప్పింగ్ చేపడుతున్నామని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ రంగమే వెన్నెముక అని, ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 జిల్లాల్లో 70.05 లక్షల మంది వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని ఆయన చెప్పారు. గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని సోమవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముందుగా ఏపీటిఎస్ వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను సీఎండీ ఎగర వేశారు. అనంతరం విద్యుత్ అమరవీరుల స్తూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల తరలింపు 100 శాతం డిపార్ట్మెంట్ వెహికల్ ద్వారానే చేపడుతున్నామని చెప్పారు. వినియోగదారుల సర్వీసులు ఏ ట్రాన్స్ ఫార్మర్ పై ఉందో తెలిపే మ్యాప్పింగ్



ప్రక్రియ 99.7 శాతం పూర్తయిందని చెప్పారు. మేడారం జాతర వెలుగుల జాతరగా మారిందని, అంతరా యం లేకుండా సరఫరా అందిస్తున్నామని చెప్పారు. 290 మంది ఉద్యోగులకు సీఎండీ ప్రశంస పత్రాలను, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సెక్షన్లను, సబ్ డివిజన్లకు, డివిజన్లకు, సర్కిళ్లకు బెస్ట్ పర్ఫార్మెన్స్ మెమొంటో, సర్టిఫికెట్లు, ఆటలపోటీల్లో గెలుపొందిన వారికి మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి మోహన్ రావు, వి తిరుపతిరెడ్డి, టి మధుసూదన్, సి ప్రభాకర్, సీఈలు టి సదర్ లాల్, కె తిరుమల్ రావు, కె రాజు చౌహన్, అశోక్ , మాధవరావు, కె వెంకటరమణ, సురేందర్, శ్రవణ్ కుమార్, జయవంత్ రావు చౌహన్, అన్నపూర్ణ, సీజీఎంలు రవీంద్రనాథ్, చరణ్ దాస్, కిషన్ జాయింట్ సెక్రటరీ కృష్ణ, రమేష్ కంపెనీ సెక్రటరీ కె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు .

# ఈవీకి మెరిటోరియస్ అవార్డు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు, సామాజిక వేత్త ఈవీ శ్రీనివాస్ రావు హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్, వరంగల్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ధార కవిత చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొంటానని అన్నారు. అవార్డు అందుకున్న ఈవీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ ఎంపీకి నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం
- రేపు విచారణకు హాజరు కావాలని సంతోష్ కు నోటీసులు
- ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీ కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ ఎంపీ జె సంతోష్ రావు పాత్రపై సిట్ అధికారులు కూపీ లాగనున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. గతంలో నిందితులు ఇచ్చిన వాంగ్మూలాలు, ప్రధాన నిందితుడు రాధాకిషన్ రావు వెల్లడించిన అంశాల ఆధారంగా ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం నుంచి చేత్తో రాసిన కొన్ని ఫోన్ నంబర్లు స్లిప్పుల రూపంలో తమకు అందాయని, వాటిని ట్యాపింగ్ చేయాలని ఆదేశాలు వచ్చాయని రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు సంతోష్ కుమార్‌కు చుట్టుకుందని సమాచారం. కేసీఆర్ ఇంట్లో నుంచి స్లిప్ రూపంలో వచ్చిన ఆ ఫోన్‌నంబర్లు ఎవరివి? ఆ స్లిప్పులపై ఉన్న చేతిరాత ఎవరిది? సీఎం నివాసం నుంచి ఆ సమాచారాన్ని పోలీసు అధికారులకు చేరవేసింది ఎవరు? అనే అంశాలపై సిట్ ఆయన్ను నిలదీయనుంది. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా, ఆయనకు నీడలా వ్యవహరించిన సంతోష్‌కు ఈ వ్యవహారాలన్నీ తెలియకుండా ఉండవనేది దర్యాప్తు సంస్థల భావన. ముఖ్యంగా కుల ప్రాతిపదికన పోలీసు అధికారుల నియామకాలు, విపక్ష నేతల ఫోన్ల నిఘా వెనుక సంతోష్ ప్రమేయం ఉందన్న ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కవిత కూడా హరీష్ రావు, సంతోష్ రావులపైనే విమర్శలు గుప్పించిన నేపథ్యంలో, ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. సిట్ నోటీసులపై స్పందించిన సంతోష్ రావు.. రేపు విచారణకు హాజరై పోలీసుల ప్రశ్నలకు సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం తెలంగాణ భవన్‌కు చేరుకుని, అక్కడి నుంచి నేరుగా సిట్ ముందుకు వెళ్లనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సిట్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

# కమిషనరేట్ లో గణతంత్ర వేడుకలు



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీవో భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం చిన్నారులు, ఇతర పోలీస్ సిబ్బందికి స్వీట్లను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కవిత, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీలు ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915